తప్పని పింఛన్ వెతలు

- ప్రహసనంగా మారిన పింఛన్ల పంపిణీ..
- వృద్ధులు, వికలాంగులకు తప్పని తిప్పలు
- టీడీపీ దుశ్చర్యలపై ఆగ్రహం
- పేదల ఉసురు చంద్రబాబుకు తప్పక తగులుతుందంటూ మండిపాటు

పెనుగంచిప్రోలు: గత 58 నెలలుగా ప్రతినెలా ఒకటో తేదీన పొద్దుపొడవక ముందే ఇంటివద్దే చేతి కందిన పింఛన్ సొమ్ము చూసి మురిసిపోయిన అవ్వాతాతలకు ...ఈనెలలో పింఛన్ కోసం సచివాలయాల వద్ద పడిగాపులు పడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఎన్నికల సమయంలో వలంటీర్లు పింఛన్ పంపిణీ చేయడం తగదంటూ వలంటీర్ సేవలను నిలిపివేయాలని గతంలో టీడీపీ అధినేత చంద్రబాబు డిమాండ్ చేయగా, ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఏకంగా ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇక టీడీపీకి పరోక్ష మద్దతుదారుగా ఉన్న రాష్ట్ర మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ నేతృత్వంలోని సిటిజన్ ఫోరం ఫర్ డెమోక్రసీ సంస్థ సైతం కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో వలంటీర్లు పింఛన్ పంపిణీ చేయకుండా ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీచేసింది. దీంతో ఈనెలలో పింఛన్ పంపిణీలో తీవ్ర జాప్యం ఏర్పడింది. పింఛన్ కోసం సచివాలయాల వద్ద పడిగాపులు గంటల తరబడి నిరీక్షించాల్సిన దుస్థితి నెలకొనడంపై వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. టీడీపీ నాయకుల కుట్రల కారణంగా తమకు ఈ దుస్థితి ఏర్పడిందని మండిపడుతున్నారు. చంద్రబాబు నీచబుద్ధిని మరోసారి బయటపడిందని చీదరించుకుంటున్నారు. పనులు మానుకుని పింఛన్ కోసం ఎదురుచూడాల్సివస్తోందని పలువురు వితంతువులు ఆవేదన వ్యక్తంచేయగా, మరొకరి సహాయం లేకుండా తాము సచివాలయాలకు ఎలా వెళ్లగలమని వికలాంగులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. చంద్రబాబు నిర్వాకం కారణంగా పింఛన్ పంపిణీలో గత టీడీపీ ప్రభుత్వ హయాంలోని పాత రోజులు గుర్తుకు వస్తున్నాయని లబ్ధిదారులు మండిపడుతున్నారు.

జగ్గయ్యపేట మండలంలో...

చిల్లకల్లు(జగ్గయ్యపేట): మండలంలో గురువారం పింఛన్ల పంపిణీ చేపట్టారు. పింఛన్ల కోసం మండు టెండల్లో సచివాలయాలకు వెళ్లేందుకు వృద్ధులు, నడవలేనివారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మండలంలోని 21 గ్రామసచివాలయాల పరిధిలో ఉన్న 10450 మంది పింఛన్‌దారులు ఉండగా ఇప్పటివరకు 82శాతం మందికి పింఛన్ అందజేసినట్లు ఎంపీడీవో రమేష్‌బాబు తెలిపారు. మిగిలిన వారికి శుక్రవారం పింఛన్లు పంపిణీ చేయనున్నారు.

జగ్గయ్యపేట పట్టణంలో..

జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేటలో గురువారం పింఛన్లు పంపిణీ చేశారు. పట్టణంలోని 31వార్డులు ఉండగా 14 సచివాలయాలు ఉన్నాయి. పింఛన్ కోసం ఆయా వార్డులోని పింఛన్‌దారులు సచివాలయాలకు వెళ్లక తప్పలేదు. పట్టణంలో 4,986 మంది పింఛన్‌దారులు ఉండగా ఇప్పటివరకు 4,144 (83.11శాతం)మందికి పింఛన్ నగదు పంపిణీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ సీహెచ్ నాగమల్లేశ్వరరావు తెలిపారు. మిగిలినవారికి శుక్రవారం పింఛన్ పంపిణీ చేస్తామని ఆయన వివరించారు.

వత్సవాయి మండలంలో..

వత్సవాయి : మండలంలో ఆయా గ్రామాల్లోని సచివాలయాల్లో గురువారం పింఛన్లు పంపిణీ చేశారు. పింఛన్లకోసం వృద్ధులు, వికలాంగులు సచివాలయాలకు రాక తప్పలేదు. ఐదేళ్లుగా ఇంటివద్దనే అందిన పింఛన్ల సొమ్ము టీడీపీ నాయకుల దుర్మార్గపు చర్యల కారణంగా తమకు తిప్పలు తెచ్చిందని పింఛన్‌దారులు మండిపడుతున్నారు. పనులు మానుకుని పింఛన్ కోసం వేచి ఉండక తప్పడం లేదని లబ్ధిదారులు వాపోయారు.

నందిగామ నియోజకవర్గంలో..

నందిగామ: నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని సచివాలయాల పరిధిలో గురువారం పింఛన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. 40డిగ్రీల మండుటెండలో పింఛన్ల కోసం సచివాలయానికి వెళ్లేందుకు వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నడవలేని వృద్ధులతోపాటు వికలాంగులు మరొకరి సాయంతో ఆటోలు, ద్విచక్రవాహనాలపై సచివాలయాలకు వచ్చారు. కొందరి వృద్ధులను వారి కుటుంబసభ్యులు కుర్చీల్లో తీసుకుని రావడం కనిపించింది. నందిగామ మండలంలోని 17సచివాలయాల పరిధిలో 8,165మంది పింఛన్‌దారులు ఉండగా, ఇప్పటివరకు 5,946 మందికి పింఛన్ పంపిణీ చేసినట్లు ఎంపీడీవో ఎం.విశ్వనాథ్ తెలిపారు. పట్టణంలోని 10 సచివాలయాల పరిధిలో 4,351 మంది పింఛన్‌దారులకుగాను 4,122 మందికి పింఛన్ అందజేసినట్లు మున్సిపల్ కమిషనర్ కె.హేమమాలిని తెలిపారు. మిగిలిన వారికి శుక్రవారం పింఛన్ అందజేస్తామని వారు వివరించారు. ప్రహసనంగా సాగుతున్న పింఛన్ల పంపిణీపై లబ్ధిదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటివరకు ఒకటోతేదీన ఇంటిపట్టునే పింఛన్ తీసుకున్న తమకు ఈ మండుటెండలో ఈ దుస్థితి ఏమిటని వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

కంచికచర్ల మండలంలో..

కంచికచర్ల : పింఛన్ పంపిణీ కార్యక్రమం రెండోరోజు గురువారం కంచికచర్ల మండలంలో కొనసాగింది. పింఛన్ కోసం పింఛన్‌దారులు ఆయా సచివాలయాలకు పొద్దేన్నే చేరుకున్నారు. నడవలేని స్థితిలో పింఛన్ కోసం సచివాలయం వరకు ఆటోలు, రిక్షాల్లో వెళ్లాల్సిరావడం వారిని వ్యయప్రయాసలకు గురిచేసింది. సీఎం జగన్ వలంటీర్ల ద్వారా పొద్దుపొడవక ముందే ఇంటివద్దనే పింఛన్ అందించగా, ఎన్నికల సమయంలో చంద్రబాబు దుశ్చర్యల కారణంగా తమకు ఇన్ని కష్టాలు వచ్చాయని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఉసురు చంద్రబాబుకు తప్పక తగులుతుందని అవ్వాతాతలు ఆగ్రహం వ్యక్తంచేశారు.

వీరులపాడు మండలంలో..

వీరులపాడు: ఎన్నికలను బూచిగా చూపి వలంటీర్ వ్యవస్థను చంద్రబాబు అడ్డుకోవడంతో పింఛన్ పంపిణీలో తీవ్రజాప్యం చోటుచేసుకోవడంతో పింఛన్‌దారులు నాలుగురోజులుగా ఇబ్బందులుపడుతున్నారు. ఈనెల గ్రామ సచివాలయాల వద్ద గంటల తరబడి వేచి ఉంటే తప్ప పింఛన్ అందని దుస్థితి నెలకొనడంపై వీరులపాడు మండలంలోని పింఛన్‌దారులు మండిపడుతున్నారు. మండలంలో పింఛన్ పంపిణీ శుక్రవారం కూడా కొనసాగనుండటంతో ఎండవేడిమి తట్టుకోలేక అవస్థలుపడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


నందిగామ మండలం మాగల్లులో పింఛన్ కోసం వేచి ఉన్న పింఛన్‌దారులు


కంచికచర్ల ఒకటో సచివాలయంలో పింఛన్ కోసం వచ్చిన వృద్ధులు


జుజ్జూరులో పింఛన్ తీసుకుంటున్న లబ్ధిదారులు


పెనుగంచిప్రోలు సచివాలయంలో పింఛన్ కోసం వేచి ఉన్న దివ్యాంగులు, వృద్ధులు


మక్కపేట పింఛన్ కోసం క్యూలైన్‌లో నిల్చున్న వృద్ధులు


పెనుగంచిప్రోలులో స్థానికుల సాయంతో పింఛన్ కోసం వస్తున్న దివ్యాంగుడు

ఎండను చూస్తే భయమేస్తోంది...



78ఏళ్ల వయసులో నేను ఇంతటి మండుటెండలో సచివాలయానికి వచ్చి పింఛన్ తీసుకోవాల్సి వచ్చింది. నా కొడుకు బండి మీద తీసుకు వచ్చాడు. ఎండలో వచ్చేసరికి దడగా ఉంది. నాలాంటి ముసలివాళ్లు, నడవలేనివారు మండుటెండలో రావాలంటే ప్రాణం మీదకి వస్తోంది.

– కొట్టే రామకోటమ్మ, మాగల్లు

మాకు అన్యాయం చేయడం తగదు..



ప్రతినెలా మా వలంటీర్ పొద్దునే వచ్చి పింఛన్ సొమ్ము రూ.3వేలు చేతిలో పెట్టేవాడు. ఈసారి సచివాలయానికి వెళ్లక తప్పడం లేదు. పింఛన్ తీసుకునే వృద్ధులు, వికలాంగులకు అన్యాయం చేస్తే చంద్రబాబుకు ఏమొస్తుంది.

– సెట్టిపోగు వందనం, గుమ్మడిదుర్రు

పాతరోజులు గుర్తుకొస్తున్నాయి..



వలంటీర్లు ప్రతినెలా ఒకటో తేదీన ఇంటికి వచ్చి పింఛన్ సొమ్ము అందించేవారు. పింఛన్ కోసం నాలుగురోజులుగా ఎదురు చూడక తప్పలేదు. వృద్ధాప్యంలో ఉన్న తమను ఇబ్బందిపెట్టడం తగదు. ప్రస్తుతం పింఛన్ పంపిణీ చూస్తుంటే చంద్రబాబు ప్రభుత్వంలో పడిన కష్టాలు, ఆపాత రోజులు గుర్తుకొస్తున్నాయి.

– బలసాని మరియమ్మ, అనిగండ్లపాడు

వలంటీర్లు ఉంటే బాగుండేది..



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ బాగుంది. ఇన్నాళ్లు వలంటీర్లు మా ఇంటివద్దకే వచ్చి పింఛన్‌ను అందించేవాడు. ఇప్పుడు వలంటీర్ల వ్యవస్థను చంద్రబాబు అడ్డుకోవడంతో మాకు ఇబ్బందులు వచ్చాయి.

– అన్నెపాక మంగమ్మ , మంగొల్లు

ఎండల్లో అవస్థగా ఉంది..



ఈనెల పింఛన్ ఇచ్చేందుకు వలంటీర్ రాలేదు..సచివాలయానికి వచ్చి పింఛన్ తీసుకోవాలన్నారు. నడవలేనిస్థితిలో ఉన్న నన్ను నా కుటుంబసభ్యులు కుర్చీలో కూర్చోబెట్టుకొని సచివాలయానికి తీసుకువచ్చారు. మండుటెండల్లో మాలాంటి వృద్ధులకు ఈ అవస్థలు రావడం బాధగా ఉంది.

– గుంటి మరియమ్మ, మాగల్లు

శరీరం సహకరించడం లేదు..



వృద్ధాప్యం కారణంగా శరీరం సహకరించడం లేదు. ఇంటివద్ద అందిన పింఛన్‌ను, ఈసారి సచివాలయం వద్దకు వెళ్లి తీసుకోవాల్సి రావడంతో ఇబ్బందిపడుతున్నాం. వృద్ధుల అవస్థలు వృద్ధాప్యంలో ఉన్న చంద్రబాబుకు అర్థంగాకపోవడం దుర్మాగం.

– ముంగి సత్తయ్య, అల్లూరు

చంద్రబాబు కారణంగానే ఈ ఇబ్బందులు..



చంద్రబాబు నిర్వాకం కారణంగానే నేడు పింఛన్ల పంపిణీలో ఈ పరిస్థితి నెలకొంది. ఇంటివద్ద పింఛన్ తీసుకునే తమను ఎర్రటి ఎండలో సచివాలయాల వద్ద పడిగాపులు కాసేలా చేశారు. మాలాంటి పేదలపై కక్ష సాధిస్తే చంద్రబాబుకు ఏమివస్తుందో మాకు అర్థం కావట్లేదు.

– కంచర్ల లక్ష్మీనారాయణ, జుజ్జూరు

క్లుప్తంగా

ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా



బలుసుపాడు(జగ్గయ్యపేట): వేసవి దృష్ట్యా బలుసుపాడు గ్రామస్తులకు ఇబ్బంది లేకుండా ట్యాంకర్ల ద్వారా నీటిసరఫరా చేపట్టారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గురువారం నుంచి ట్యాంకర్ల ద్వారా అన్నివార్డులకు నీటిని సరఫరా చేస్తున్నట్లు గ్రామసర్పంచి యడ్లపల్లి సూర్య ప్రకాశరావు తెలిపారు. గ్రామంలో నాలుగు బోర్లు ఉన్నప్పటికీ వేసవి కారణంగా వాటిలో నీరు ఇంకిపోయిందని వివరించారు. గ్రామస్తులకు ఇబ్బంది లేకుండా వేసవి పూర్తయ్యేంత వరకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని సర్పంచి తెలిపారు.

వాటర్ కూలర్ బహూకరణ



జయంతి(వీరులపాడు): ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని సర్పంచి మారపాక మహాలక్ష్మి పేర్కొన్నారు. జయంతి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి దొడ్డా నారాయణరావు గురువారం రూ.10 వేల విలువగల వాటర్ కూలర్‌ను బహూకరించారు. ఈసందర్భంగా సర్పంచి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. దాతలు కూడా సహకరిస్తే పాఠశాలలు మరింత అభివృద్ధి చెందుతాయని చెప్పారు. అనంతరం దాత నారాయణరావును ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ఇప్పల సత్యనారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జంగా కోటిరెడ్డి, హెచ్ఎం మాధవిలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి : ఆర్డీవో



నందిగామ: చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో ఎ.రవీంద్రరావు ఆదేశించారు. నందిగామ మండలం జొన్నలగడ్డ వద్దగల రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టును గురువారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొద్దిసేపు వాహన తనిఖీలను పరిశీలించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా నగదు, మద్యం, ఇతర వస్తువుల అక్రమ రవాణాలపై దృష్టిసారించాలని సూచించారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభం



జగ్గయ్యపేట అర్బన్: ఎన్నికలు సమీపిస్తున్నందున కార్యకర్తలు, నాయకులు కలిసి సీఎం జగనన్న అందించిన పథకాలు, నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఉదయభాను చేస్తున్న అభివృద్ధిని ఇంటింటా ప్రచారం చేయాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ యువజన నాయకుడు, కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ అన్నారు. పట్టణంలోని 8వ వార్డు, తొర్రగుంట పాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాని అభివృద్ధిపథంలో నడిపిస్తున్న ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో తొర్రగుంటపాలెం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉదయభానును గెలిపించాలని ప్రచారం

జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేట పట్టణాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభానును గెలిపించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ కోరారు. పట్టణంలోని 26వ వార్డులో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలుచేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వివరించారు. జగ్గయ్యపేట అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే సామినేని ఉదయభానును మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. పట్టణంలో గత పాలకుల హయాంలో ఎంత అభివృద్ధి జరిగింది..నేడు ఉదయభాను ద్వారా ఎంత అభివృద్ధి జరిగింది అనే విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. మీ కంటికి అభివృద్ధి కనిపిస్తేనే తమకు ఓటు వేయాలని కోరారు. వైఎస్సార్ సీపీ కార్మిక విభాగం పట్టణ అధ్యక్షుడు గోగుల వెంకయ్య, స్థానిక నాయకులు యువరాజు, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

నాకు తెలిసింది మంచి చేయడమే


ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావుకు హారతిచ్చి దీవిస్తున్న మహిళ


తనను గెలిపించాలని కోరుతున్న ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: నందిగామ నియోజకవర్గ ప్రజల అభ్యున్నతి కోసం మంచి చేయడమే తప్ప...ఓట్లు, సీట్ల కోసం స్వార్థ రాజకీయాలు చేయడం తనకు చేతకాదని నందిగామ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. నందిగామలోని 11వ వార్డు పరిధిలోని టీటీడీ కల్యాణ మండపం, విజయా టాకీస్ రోడ్డు తదితర ప్రాంతాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. రానున్న ఎన్నికలలో సైతం అండగా నిలిచి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను మరోసారి గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఆవార్డు ప్రజలు ఆత్మీయస్వాగతం పలికారు.

మౌలికవసతుల కల్పనే లక్ష్యంగా పాలన..

ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేసినట్లు తెలిపారు. గతంతో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ప్రజలకు అవసరమైన అన్ని మౌలికవసతులు కల్పించినట్లు చెప్పారు. వార్డుల్లోని అంతర్గతరోడ్లను సిమెంటురోడ్లుగా అభివృద్ధిచేయడంతోపాటు డ్రైనేజీల నిర్మాణం చేపట్టామన్నారు. స్వార్థ రాజకీయాలకు ఎక్కడా తావులేకుండా ప్రజలకు మంచి చేసేందుకు, నియోజకవర్గ అభివృద్ధికి పనులు చేశామని వివరించారు. చంద్రబాబు పాలనలో మాదిరిగా కొందరికే కాకుండా అర్హత కలిగిన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత తమ వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కిందని గుర్తుచేశారు. నవ నందిగామ సాకారం కావాలంటే అభివృద్ధిని కాంక్షించే ప్రతిఒక్కరు రానున్న ఎన్నికల్లో తనను మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, వాణిజ్య విభాగం కార్యదర్శి చల్లా బ్రహ్మేశ్వరరావు, వార్డు కన్వీనర్ షేక్ రసూల్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఓర్సు లక్ష్మి, నాయకులు చిరుమామిళ్ల చైతన్యకుమార్, గుడివాడ సాంబశివరావు, షేక్ జాఫర్, షేక్ మున్నా, షరీఫ్, సయ్యద్ మౌలాలి, షేక్ ఫాతిమా, పోతురాజు, నెలకుదిటి శివనాగేశ్వరరావు, వైఎస్ఎన్ ప్రసాద్, ఓర్సు జ్వాలా, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధికి అండగా ఉండండి

ఎమ్మెల్సీ అరుణకుమార్

కంచికచర్ల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో కంచికచర్ల మండలాన్ని కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి చేశామని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ పేర్కొన్నారు. మండలంలోని కంచికచర్ల, కొత్తపేట గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో గురువారం రాత్రి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ అరుణకుమార్ మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉండి వారి సంక్షేమానికి కృషిచేసే ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావును మరోసారి గెలిపించాలని కోరారు. కంచికచర్లలో హైటెన్షన్ విద్యుత్ వైర్ల సమస్యను పరిష్కరించినట్లు గుర్తుచేశారు. సీసీరోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. అరుంధతీనగర్, అంబేద్కర్‌నగర్‌లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రధానపైప్‌లైన్ వేయించామని వివరించారు. కొత్తపేటలో తాగునీటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ మోటార్లు అమర్చామని తెలిపారు.నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. కంచికచర్ల మండలంలో త్వరలో ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారన్నారు.ఆయన గెలుపేలక్ష్యంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచి వేల్పుల సునీత, పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు నన్నపనేని నరసింహారావు, వేమా సురేష్ బాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ మాడుగుల శంకర్, ఎంపీటీసీ సభ్యులు వేమా రోజారమణి, మాడుగుల మధుబాబు, గుగులోతు ఇందిర, బండారుపల్లి నాగపుష్పలీల, నాయకులు లగడపాటి నాగేశ్వరరావు, అమర్లపూడి యోహాను, వేమా శ్రీనివాసరావు, దేవరకొండ గురవయ్య, ఉప్పు స్వామి, కావాటి రాంబాబు, దాసరి రాజా, షేక్ రజీమ్, కొత్తపేట సర్పంచి ప్రత్తిపాటి సునీత, ఉప సర్పంచి ముప్పాళ్ల సత్యనారాయణ, మాజీసర్పంచి ముప్పాళ్ల నాగేశ్వరరావు, నాయకులు ప్రత్తిపాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డాక్టర్ అరుణకుమార్

ఉపాధి కోర్సులకు ప్రాధాన్యం

మధురానగర్(విజయవాడసెంట్రల్): మాచవరం ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జవహర్ నాలెడ్జి సెంటర్ ఆధ్వర్యాన డిగ్రీ ఫైనలియర్ విద్యార్థులకు మహీంద్రా ఆటోమోటివ్, పీపుల్స్ మ్యాక్ సొసైటీ కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూల్లో నలుగురు విద్యార్థులకు నియామకపత్రాలు అందజేశారు. విజయదీప్, సీహెచ్ అప్పారావు, జి.దివ్య పాల్గొన్నారు.

సవరణ

[illegible]
T.V.N. [illegible]
ది. 4-4-2024

నూతన కార్యవర్గం ఎన్నిక

జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేట నియోజకవర్గ ఐక్య పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. ఈసందర్భంగా స్థానిక తిరుమలగిరి రోడ్‌లో ఉన్న జీసస్ గాస్పెల్ మినిస్ట్రీస్ చర్చిలో జరిగిన పాస్టర్ల సమావేశంలో నియోజకవర్గ ఐక్య పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్ష, కార్యదర్శులుగా వి.జె.జె.భాస్కరరావు, మేకల ఆనందరావు, ఉపాధ్యక్షులుగా టి.ప్రకాశరావు, మాడుగుల అబ్రహాం, కోశాధికారిగా ఎ.జక్కరయ్య, సంయుక్త కార్యదర్శిగా కె.ఏసేబు, చీఫ్ అడ్వయిజర్‌గా కె.ఎస్.దయ, సలహాదారులుగా ఎస్.గోపాల్, రాయల శ్యామ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమావేశంలో నియోజకవర్గంలోని అన్నిమండలాల పాస్టర్లు పాల్గొన్నారు.


ఐక్య పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గ సభ్యులు

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

బోడవాడ(వీరులపాడు): శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు తీసుకుంటామని నందిగామ రూరల్ సీఐ చంద్రశేఖర్ హెచ్చరించారు. మండలంలోని బోడవాడ గ్రామసచివాలయం వద్ద గురువారం రాత్రి ఆయన గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యేలా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును ప్రతిఒక్కరు ప్రశాంత వాతావరణంలో వినియోగించుకునేలా అవసరమైన అన్ని తీసుకుంటున్నామని చెప్పారు. కవ్వింపు చర్యలకు పాల్పడి ఘర్షణలు సృష్టించేవారిని సహించేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ మహాలక్ష్మణుడు పాల్గొన్నారు.

40 డిగ్రీలకు చేరుకున్న ఉష్ణోగ్రతలు

నందిగామ: నందిగామ ప్రాంతంలో భాభానుడి ప్రతాపం రోజురోజుకు పెరుగుతోంది. నందిగామ ప్రాంతంలో గురువారం పగటి ఉష్ణోగ్రతలు 40.1 డిగ్రీలు నమోదు కాగా రాత్రి ఉష్ణోగ్రతలు 26.7డిగ్రీలు గా నమోదైనట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఇకనుంచి కొద్దిరోజులపాటు ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వారు వివరించారు. భానుడు ప్రతాపం అధికంగా ఉండటంతో మధ్యాహ్నం సమయంలో ప్రధాన రహదారులు సైతం కర్ఫ్యూను తలపిస్తున్నాయి.